ట్రాక్టర్ బోల్తా : ఇద్దరు మృతి

- 27 మందికి గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం
- మందస మీదుగా ఒడిశా వెళ్తున్న వాహనానికి ప్రమాదం
- బిజెపి సభకు హాజరయ్యేందుకు వెళ్తున్న బాధితులు

ప్రజాశక్తి - మందస, పలాస (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా మందస మండలం గౌడు గురంటి సమీపం వద్ద మంగళవారం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా కుసుమాలకు చెందిన గిరిజనులు బుయ జగన్నాథ్ (50), అబుతొడికి చెందిన సవర డేరా (60) అక్కడికక్కడే మృతి చెందారు. 27 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఒడిశా, ఆంధ్రా పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు, క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా చీకటికోటలో నిర్వహించే బిజెపి బహిరంగ సభకు అదే జిల్లా గుడ్డిభద్రకు చెందిన బిజెపి నాయకుడు సవర కుడుము... కుసుమాల, డబాతోలి, గుడ్డిపొదర్, వంబాడియా గిరిజన గ్రామాలకు చెందిన సుమారు 30 మంది మహిళలు, పురుషులను ట్రాక్టర్‌లో తీసుకెళ్లాడు. మందస మండలం మీదుగా చీకటికోటకు వెళ్లాల్సి ఉండగా, గౌడు గురంటి గెడ్డ సమీపానికి వచ్చేసరికి ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో సవర డేరా, బుయ జగన్నాథ్ అక్కడికక్కడే మతి చెందారు. 27 మందికి గాయాలయ్యాయి. ఘటనా సమాచారం తెలుసుకున్న మందస పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. క్షతగాత్రులను 108లో మందస మండలం హరిపురం సిహెచ్‌సికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

కుటుంబసభ్యుల కన్నీరుమున్నీరు

ప్రమాద సమాచారం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో తాము ఎలా బతికేదంటూ రోదిస్తున్నారు. ప్రమాదం సమాచారం తెలుసుకున్న ఒడిశా రాష్ట్రం జరడా పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ సాసుమాను హరిపురం సిహెచ్‌సికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసినట్లు మందస ఎస్‌ఐ హరికృష్ణ తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-కాకినాడరూరల్

మౌనిక(ఫైల్ ఫోటో)

ఇంటర్ విద్యార్థిని కళాశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాకినాడలో మంగళవారం చోటుచేసుకుంది. పాల్పడ్డారు. పోలీసులు, కళాశాల యాజమాన్యం తెలిపిన వివరాల మేరకు... కాకినాడకు చెందిన దువ్వల మౌనిక (16) ఆశ్రమ పబ్లిక్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నారు. మంగళవారం యథావిధిగా తరగతులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో మౌనిక వాష్‌రూమ్‌కి వెళ్తానని లెక్చరర్ వద్ద అనుమతి తీసుకున్నారు. అలా వెళ్లిన ఆమె కళాశాల బిల్డింగ్ 3వ అంతస్తు నుంచి కిందికి దూకేశారు. తీవ్రగాయాలు కావడంతో ఆమెను కళాశాల సిబ్బంది ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మౌనిక చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణంగా భావిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎఫ్‌డిఐల్లో 24% పతనం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్ధం (హెచ్1)లో భారత్‌లోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) ఈక్విటీల్లో 24 శాతం పతనమై 20.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ మొత్తం కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, టెలికం, ఆటో, ఫార్మా తదితర రంగాల్లోకి వచ్చిందని కేంద్ర ఆర్థిక, వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు వెల్లడించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం ఇదే ప్రథమార్ధంలో 26.91 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. ఏడాదికేడాదితో పోల్చితే 2023 జనవరి - మార్చి ఎఫ్‌డిఐల్లో 40.55 శాతం క్షీణించి 9.28 బిలియన్ డాలర్లుగా, జూన్ త్రైమాసికంలో 34 శాతం క్షీణించి 10.94 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. జులై, ఆగస్టులోనూ ఎఫ్‌డిఐ రాకలో పతనం చోటు చేసుకోగా.. సెప్టెంబర్‌లో మాత్రం 4.08 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2022 ఇదే సెప్టెంబర్‌లో 2.97 బిలియన్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. గడిచిన ప్రథమార్ధంలో సింగపూర్, మారిషస్, అమెరికా, బ్రిటన్, యుఎఇల నుంచి వచ్చే ఎఫ్‌డిఐల్లో అధికంగా తగ్గుదల చోటు చేసుకుంది. నెథర్లాండ్, జపాన్, జర్మనీ నుంచి వచ్చే ఎఫ్‌డిఐల్లో పెరుగుదల ఉంది. వచ్చిన పెట్టుబడుల్లో ఎక్కువగా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు ఆకర్షించాయి

23 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

- ఐఅండ్‌పిఆర్ కమిషనరు విజయ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 23 నుంచి ప్రారంభం కానుందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనరు తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కలిగి అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీఓ నెంబరు 535 ద్వారా వీలు కల్పించిందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల మంజూరు కోసం తమ వివరాలను ళ్ళ్ఘజూ//ఱజూతీ.ఘజూ.స్ర్తశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. నవంబరు 23 నుంచి వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుందని, 45 రోజుల్లోగా (2024 జనవరి 6వ తేదీ) జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్లస్థలం విలువలో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జర్నలిస్టు అక్రిడిటేషన్ వివరాలను, జర్నలిస్టుగా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమికంగా పరిశీలించి అర్హులైన జర్నలిస్టుల జాబితాలను రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనరు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరుకు అందజేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీలు నిబంధనల మేరకు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ల స్థలాలను కేటాయించడానికి సరైన స్థలాలను జిల్లా పరిధిలోనే గుర్తిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే తాము సరైన స్థలాలను గుర్తించే విధంగా జిల్లా స్థాయి కమిటీలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు లేఖలు రాశామన్నారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్ ఎంఐఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు

రాజకీయ పార్టీలు మౌనం వీడాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విషయమై రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మౌనం వీడాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు జె.రామకృష్ణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1013వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎంఐఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుంపెట్టుకొని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం త్వరితగతిన కర్మాగారాన్ని మూసేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉత్పత్తికి కావలసిన ముడి సరుకును కొనుగోలు చేయకపోవడం వంటి చర్యలు దీనిలో భాగమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీల ఒత్తిడితో ఇతర రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ అంశంలో వెనుకడుగు వేస్తోందని, మన రాష్ట్రంలో మాత్రం దీనికి భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీలు సరిగా స్పందించకపోవడమే దీనికి కారణమని అన్నారు. దీక్షల్లో ఉక్కు కార్మికులు ధర్మారెడ్డి, దేవుడు, డి.రమేష్, ఐవిఎస్ఎస్.వర్మ, రాజేశ్వరరావు, ఎన్.సింహాద్రి, రామరాజు, నాయుడు, గుమ్మడి నరేంద్ర పాల్గొన్నారు.

దుర్గగుడి రాజగోపురం వద్ద ఇంగ్లాండ్ అండర్-19 క్రికెట్ బృందం

దుర్గమ్మ సన్నిధిలో ఇంగ్లండ్ క్రికెటర్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

విజయవాడ కనక దుర్గమ్మను మంగళవారం ఇంగ్లాండ్ అండర్-19 క్రికెట్ బృందం దర్శించుకుంది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపైకి వెళ్లిన 19 మందితో కూడిన ఇంగ్లాండ్ క్రికెట్ బృందానికి ఆలయ మర్యాదలతో స్వాగతం లభించింది. దుర్గగుడి పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డ్ సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్యన్న, కేసరి నాగమణి, సహాయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్. భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంతాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజ్ చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **ది.22.02.2019 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై **తేది.19.12.2023** అమ్మకానికి తెలిసిన తేదీన వివిక్రయించబడునని **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1) మెస్సర్స్ వెంకటసాయి కాటన్ ట్రేడర్స్ తరపున యజమాని: శ్రీ వినాయకరావు గోలి, చిరునామా:** డోర్ నెం.02-199, ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర, ఏటుకూరు గ్రామము మరియు పోస్ట్, గుంటూరు-522017, ఆంధ్రప్రదేశ్. మరియు ఇక్కడ కూడా: **మెస్సర్స్ వెంకటసాయి కాటన్ ట్రేడర్స్** C/o. **మెస్సర్స్ శ్రీనివాస జిన్నింగ్ మిల్,** డోర్ నెం.10/జి, ఏటుకూరు బైపాస్‌రోడ్డు, గుంటూరు-522003. **(2) శ్రీ వినాయకరావు గోలి, తండ్రి: శ్రీ వెంకట కృష్ణయ్య గోలి, (3) శ్రీమతి వెంకాయమ్మ గోలి, భర్త: వినాయకరావు గోలి,** నెం.(2) & (3) చిరునామా: డి.నెం.2-199, ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర, ఏటుకూరు గ్రామము మరియు పోస్ట్, గుంటూరు-522017 నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి (ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM)కు Term Loan A/c 2557001400052901** క్రింద **రూ.51,93,463.30 (అక్షరాల యాభై ఒక్క లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మరియు ముప్పై పైసలు మాత్రమే)** 01-08-2022 తేదీ నుండి భవిష్యనద్ధి + వ్యయాలు మొ।। వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించ బడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు (లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

గుంటూరు జిల్లా, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఏటుకూరు గ్రామము, డి.నెం.73/బి, సమీప డి.నెం.5-237 నందు **శ్రీమతి వెంకాయమ్మ గోలికి చెందిన** 931.77 చ।గ।। విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలము (రెసిడెన్షియల్ ప్లాట్) నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యన్.రామారావు యొక్క ఆస్తి; **దక్షిణం:** టి.దానారావు యొక్క ఆస్తి; **పడమర:** దొంత మరియు **ఉత్తరం:** బి.శివయ్య యొక్క ఆస్తి.

రిజర్వుధర : రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,10,000/- (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి. **ఇ-వేలము 19.12.2023 తేదీన ఉ।। 11.00 గం।। నుండి ఉ।। గం।। 11.20 ని।। వరకు https://bankauctions.in/** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 18.12.2023న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure,** 605ఎ, HMDA మైత్రివనం, ఆమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణా-500038, సంప్రదించవలసిన నెం: **040-23736405,** Mobile: **8142000062/63/64/66,** Email: **prakash@bankauctions.in** and **info@bankauctions.in** నుండి పొందవచ్చును.

తేది: 18.11.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- **ఫీల్డ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది) (నిడో)
నమోదిత కార్యాలయం: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070. రీజినల్ కార్యాలయం చిరునామా:-నం.7-1-24/ఆర్‌టి/101 నుండి 104, 04ఎ అంతస్తు, రోక్సానా టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ ఋణగ్రహీత/లు నిడో నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఏ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆశ్రద్ధ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

4. ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం:
నైనల వెంకటేశ్వరరావు (ఋణగ్రహీత) నయనీల పుష్పలత (సహ ఋణగ్రహీత), డో.నం.8-231/1, దీపిక రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస నగర్, తాడిగడప, విజయవాడ-520010.
LAN.NO.: LVIjSTH0000028797 లోను అగ్రిమెంట్ తేది: 17/08/2017
లోను మొత్తం: రూ.15,00,000/- (పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 04.10.2023 డిమాండ్ నోటీసు తేది: 26.10.2023
మొత్తం బకాయిలు: రూ.16,09,151.19/- (పదహారు లక్షల తొమ్మిది వేల ఒక వందా యాభై ఒక రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) 26.10.2023 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.

ఆస్తి షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ-521137, పెనమలూరు (మం), తాడిగడప, శ్రీనివాస నగర్ వద్ద ఆర్.ఎస్.నం.11/1బి ప్లాట్ నం.6 లో మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ దీపిక రెసిడెన్సీ, డో.నం.8-231/1 ప్లాట్ నం.జి.ఎఫ్-1 కొలిచే 208.33 చ.గ.లు. ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : ఇతరుల ఆస్తి, దక్షిణం: 24-0 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు, తూర్పు : బొల్లపల్లి పరమేశ్వరి కి చెందిన ప్లాట్ నం.5, పడమర : కొరివి రవీంద్రబాబు ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య సైట్ విస్తీర్ణం 208.33 చ.గ.లు. లేదా 174.197 చ.మీ.లు. అవిభక్త, పేర్కొనబడని వాటా పరిధిలో 34.72 చ.గ.లు. లేదా 29.031 చ.మీ.లు. హద్దులు : ఉత్తరం : ఇతరుల ఆస్తి, దక్షిణం: పార్కింగ్, మెట్ల మరియు కామన్ కారిడార్, తూర్పు : బొల్లపల్లి పరమేశ్వరి కి చెందిన ప్లాట్ నం.5, పడమర : కొరివి రవీంద్రబాబు ఆస్తి.

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపల పైన పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు విలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్ములను సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరక్రములుగా బదిలీచేయుట నుండి నిర్భంధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 22.11.2023
సం/- **అధీకృత అధికారి,**
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)

ADITYA BIRLA CAPITAL — రక్షిత ఆర్థిక వెచ్చింపు సలహా
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: 39-10-10, 1వ అంతస్తు, దత్తాసాయి వేమూరి టవర్స్, ఎం.జి.రోడ్, లబ్బీపేట్, విజయవాడ-520010.

"అనుబంధరూ4-ఎ"
(రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే **15.12.2021**న **భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు** ఐన **శ్రీ యక్కల బాల శేఖర్ బాబు, శ్రీమతి యక్కల లక్ష్మి వెంకట వాసవి, మెసర్స్ శ్రీసాయి కిరాణా& ఫ్యాన్సీ స్టోర్స్ మరియు మెసర్స్ హరిత సూపర్ మార్కెట్** ల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు **21.08.2023 నాటికి రూ.44,73,448.82 పై.లు (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్భై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) ల** బకాయిల రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ& ఇతర వ్యయాలతో దానిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన **08 డిసెంబర్, 2023**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు ఇండు క్రింద ఇవ్వబడినవి:

స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు (10%)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, అమరావతి రోడ్, హిమాని నగర్, 2వ లైన్, రెడ్డిపాలెం ఏరియా వద్ద పాత అసెస్మెంట్ నం.62ా965, కొత్త అసెస్మెంట్ నం.145995, ప్రస్తుత అసెస్మెంట్ నం.1021145995తో గుంటూరు గ్రామం యొక్క డోర్ నం.262 లో గలదాని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, మొదటి& రెండవ అంతస్తుల నివాసిత భవనముతోపాటు 300చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 50చ.గ.లు లేదా 41.80చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: కుంచల శ్రీనివాస ఆస్తి రోడ్, దక్షిణం: రోడ్డు, పడమర: 15అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: మోపిదేవి శివా దేవి ఆస్తి.	Rs. 28,47,366/-	Rs. 284,736.06/-

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అనగా.,**https://mortgagefinance.adityabirlacapital.com**లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి:**https://sarfaesi.auctiontiger.net**

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ (గుంటూరు)
తేది: 22.11.2023
ఎల్ఎఎన్: ఎఐవిఎఫ్ఎల్‌విజెడజ్ఞుఎల్‌ఎపి0000073564 &ఎఐవిఎఫ్ఎల్‌విజెడజ్ఞుఎల్‌ఎపి0000103513
అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
(మొబైల్: 9677317779)

ADITYA BIRLA CAPITAL — ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
PROTECTING INVESTING FINANCING ADVISING
నమోదిత కార్యాలయం:- ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- జి కార్పొరేషన్ ఐకే పార్క్, కసర్వాడవల్లి, గోడబందర్ రోడ్డు, థానే-400607 (ఎమ్ హెచ్)

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3(1) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, U/s 13(2) నోటీసు యొక్క ప్రత్యామ్నాయం సర్వీస్

మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్) నుండి వారు పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినందున దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. మరియు వారి ఖాతాలను ఆర్‌బిఐ కంపెనీ పుస్తకాలలో మార్గదర్శకాల ప్రకారం నాన్-పర్ఫార్మింగ్ అసెట్గా వర్గీకరించబడింది. ఆ తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట